

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 10, జూలై 2025 పేజీలు - 8


# భూ భారతి పై వచ్చిన దరఖాస్తులన్నింటిని మూడు రకాలుగా విభజించి పరిష్కరించాలి






## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

***నల్గొండ జిల్లా బ్యూరో***

భూ భారతి పై వచ్చిన దరఖాస్తులన్నింటిని 3 రకాలుగా విభజించుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులకు సూచించారు. సాదా బైనామాలు, తిరస్కరణకు గురైనవి, అంగీకరించిన దరఖాస్తులుగా మూడు భాగాలుగా విభజించుకోవాలని, ప్రతిరోజు ఈ వివరాలన్నింటినీ స్ప్రెడ్ షీట్లో పంపించాలని చెప్పారు. బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, నార్కట్‌పల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మీ సేవ ద్వారా తహసిల్దార్ కార్యాలయానికి నూతన రేషన్ కార్డులకై వచ్చిన యూనిట్లు, కొత్త దరఖాస్తుల వివరాలను ఆర్ఐ లాగిన్‌తో పరిశీలించారు. అలాగే రేషన్ కార్డుల పై తహసీల్దార్ కార్యాలయంలో తీసుకొన్న చర్యలు పరిశీలించారు. భూ భారతి పై ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తహసిల్దార్, ఆర్ఐలకు భూ భారతి దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంపై సూచనలు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మీ-సేవ కేంద్రానికి వెళ్లి మీ- సేవ కేంద్రానికి ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు, రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించారు. అంతేకాక ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఫీజులు తీసుకోవాలని మీ-సేవ ఆపరేటర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల చదువు, సౌకర్యాలు, పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు. కాగా ఇక్కడ నాలుగు తరగతి గదులకు మరమ్మతులు అవసరమని గుర్తించి వాటిని ఆధునీకరించాలని ఆదేశించారు. అలాగే బాలురు, బాలికలకు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని రకాల ఎరువులను ఆన్లైన్లోనే అమ్మాలని, ఆఫ్ లైన్ లో అమ్మవద్దని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోడౌన్‌ను సైతం తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరు వులు అమ్మాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఈఓ భిక్షపతి, డిఎస్ఓ వెంకటేశం, మత్స్య శాఖ ఏడి చరిత, నార్కెట్‌పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

### గ్రంథాలయ సేస్ కింద వసూలు చేసిన మొత్తాన్ని ఎప్పటికప్పుడు

# ప్రభుత్వ చలానా చెల్లించాలి

## స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్



***నల్గొండ జిల్లా బ్యూరో***

గ్రంథాలయ సెస్ కింద వసూలు చేసిన మొత్తాన్ని క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ చలానా చెల్లించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్‌లో గ్రంథాలయ సెస్ వసూలు, వినియోగంపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు వసూలు చేసే ఆస్తిపన్నుకు అదనంగా గ్రంథాలయ సెస్ లెవీని వసూలుచేసి గ్రంథాలయ సంస్థకు జమ చేయాల్సి ఉందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ సెస్ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జమ చేయాలని ఆదేశించారు. దీని ద్వారా గ్రంథాలయాల అభివృద్ధికి కావాల్సిన పుస్తకాలు, భవనాల నిర్మాణం, విద్యుత్ బిల్లులు, వేతనాల చెల్లింపు, తదితర అవసరాలకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఆడిట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాలలో పురోగతి తీసుకొచ్చేలా ఎంపీడీవోలు కృషి చేయాలి




## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

***నల్గొండ జిల్లా బ్యూరో***

అన్ని ప్రభుత్వ పథకాలలో పురోగతి తీసుకువచ్చేలా ఎంపీడీవోలు పని తీరును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో వివిధ అంశాల పై ఆమె సమీక్ష నిర్వహించారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అతిసారం, నీటి వల్ల సంక్రమించే వ్యాధులు పెరగకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత పూర్తిగా గ్రామపంచాయతీలదేనని, దీనిని ఒక సవాల్‌గా తీసుకొని ఎక్కడ పారిశుద్ధ్య లోపం కారణంగా జబ్బులు రాకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్లు, ఇతర పనులకు సంబంధించి అంచనాలను నిర్దేశించిన సమయంలో సమర్పించడమే కాకుండా, పారదర్శకంగా సమర్పించాలని, పనులలో పురోగతి ఉండాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ద్వారా ఉపాధి హామీ పథకం కింద ప్రతి పాఠశాలలో సోక్ పిట్లు నిర్మించాలని, దీనిద్వారా విద్యార్థుల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుంద న్నారు. అలాగే ప్రతి పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో న్యూట్రి గార్డెన్‌లను చేపట్టాలని, ఇందుకు గాను మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటింటికి మొక్కలు ఇచ్చే కార్యక్రమాన్ని మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబం ధించి ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఇచ్చేందుకు అంచనాలు రూపొందించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని, ఇందు కు గాను ఈ నెలాఖరులోపు గుంతలు తవ్వడాన్ని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ఉద్యాన తోటల పెంపకంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 3 వేల ఎకరాల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 1237 ఎకరాలు మాత్రమే గుర్తించడం జరిగిందని, సన్న, చిన్నకారు రైతులు తోటలు పెంచుకునేలా గుర్తించి తక్కిన లక్ష్యాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్, ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పేమెంట్లు తదితరు అంశాలపై సమీక్షించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ పిడి రాజకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి హాజరయ్యారు.

# నేడు ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవ వేడుకలు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ స్థాయిలో నాగార్జున సాగర్‌లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనంలో ఈ నెల 10వ తేదీన ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. గయాలో సిద్ధార్థుడు జ్ఞానోదయం పొందిన తరువాత బుద్ధుడు ఉత్తరప్రదేశ్ లోని సారనాథ్ జింకల వనంలో ఆషాడ పౌర్ణమి రోజున మొదటిరోజు తన శిష్యులకు ఉపన్యాసాన్ని ఇవ్వడం జరిగింది. బౌద్ధులు, భౌద్ధ అభిమానులు ఎంతో పర్విదినంగా భావించి బుద్ధుని జీవితంలో ముఖ్య ఘట్టాలలో ఒకటి ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవంగా జరుపుకుంటారు. బుద్ధవనంలోని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి మహాబోధి బుద్ధ విహార బౌద్ధ భిక్షువులతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. నందికొండ మున్సిపాలిటీ ప్రజలు, బౌద్ధాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బుద్ధవనం నిర్వాహకులు కోరారు.

## నేడు సత్యనారాయణస్వామి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పర ఇధిలోని హిల్‌కాలనీలో గల రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు రాధాచార్యులు,రామాంజనేయచార్యులు తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం నుండే విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయ ణంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఆదిశంకరాచార్య ఆదిగురువు వైష్ణవ మత విశిష్టార్వేత గీతాచార్యులు శ్రీకష్ణుని ప్రబోధములపై ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రవచనములతో పాటు ఆచార్యసన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. గురుపౌర్ణమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త నారాయణరెడ్డి కోరారు.

## రైతుల నమోదు కార్యక్రమం

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెలతో విశిష్ఠ గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు ప్రాజెక్టు కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం మండల కేంద్రంలో రైతుల నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులు చేపట్టారు. కాగా పిఎం కిసాన్‌లో నిధుల విడుదలకు రైతుల ఫార్మర్ పథకాన్ని ప్రామాణికంగా తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు పట్టాదారు పాస్‌పుస్తకం,ఆధార్,ఫోన్‌నెంబర్‌తో ఏవో,ఏఈవో వద్ద నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు.



# కార్మికుల హక్కులకు భంగం కలిగించే చట్టాలను రద్దు చేయాలి



గుండాల,మేజర్‌న్యూస్ః కార్మికుల హక్కులకు భంగం కలిగించే చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కేంద్రంలో సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించింతరం మండల తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మద్యపురం రాజు, అనంతుల రామచంద్రులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఏర్పాటు చేసిన జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయని అన్నారు. పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి మధ్యతరగతి కుటుంబాల మీద పెనుభారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.కార్యక్రమంలో సత్యనారాయణచారి, స్వామి రాజు, పరుశురాములు,అత్తర్‌భాష, యాదయ్య, భిక్షం, కొమురయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ వార్డులలో కమిషనర్ రాజలింగం పర్యటన

భువనగిరి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం 38వ రోజున భువనగిరి పురపాలక సంఘంలోనీ మున్సిపల్ కమిషనర్ రామలింగం వివిధ వార్డులలో పర్యటించినారు. ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. వార్డు వార్డులో అనగా వార్డు నెం. 4, 8, 9, 14, 17, 19 లలో యందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా కమిషనర్ వివరించారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం మరియు నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం చేయాలని తెలిపారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును పరిశుద్ధ కార్మికులు శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు.దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు మరియు ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం ప్రజలకు వివరించారు. భువనగిరి మున్సిపల్ పరిధిలోని కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించిన వాటికి వెంటనే వాటికి లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుందనీ తెలిపారు. భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాలలో కళాకారులచే పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమాల నిమిత్తం కళాజాత కార్యక్రమము నిర్వహించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వార్డు ఆదికారులు, శానిటరి ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పచ్చదనం పరిశుభ్రతపై బుధవారం మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని విద్యార్థులకు పచ్చదనం పరిశుభ్రత్రపై అవగాహన కల్పించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.పోటీలలో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రశంసాపత్రాలు,మెమోంటోలను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, అధ్యాపకులు బ్రహ్మాచారి,శ్రీనివాస్, నరసింహారావు, రవిబాబు, రమేష్, నాగుల్ మీరా,ఉపేంద్ర, శోభా రాణి,అరుణ్,జ్యోతి, రామమూర్తి, తేజ, తిరుమల్ రావు, నాగమణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ జూనియర్ కళాశాల అబివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని క్రాంతినికేతన్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు,న్యాయవాది సుంకర క్రాంతికుమార్ హామీ ఇచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు దివంగత మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్ధం రూ.10 వేలు విలువగల పోటీ పరీక్షల పుస్తకాలను ఆయన అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు అధ్యాపకులు కృషి చేస్తున్నప్పటికి వారు భవిష్యత్తులో స్థిపడేందుకు కావాల్సిన పోటీ పరీక్షల పుస్తకాలు అవసరమని తెలిసి అందచేశామన్నారు. చదువుకోవడానికి ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకూడదని విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా వివిధ రకాలుగా స్వచ్ఛంద సంస్థల ద్వారా సహకారం అందిస్తూ వస్తున్నా మన్నారు.కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, మత్స్య కార్మిక సంఘం జిల్లా కోఆర్డినేటర్ పేరబోయిన వీరయ్య, రిటైర్డ్ హెచ్‌ఎం నందిగామ రత్నకుమార్,జింకల భాస్కర్, జంపాల శ్రావణ్, కాసాని నాగరాజు, అధ్యాపకులు సైదులు, ప్రణతి, జానకిరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాన్సింగ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### గుట్ట ట్రాఫిక్ సిబ్బంది



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బుధవారం యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో 19వ తేదీన, జూన్ నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ మాన్సింగ్ కుటుంబానికి యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిబ్బంది తరపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం మాన్సింగ్ కుటుంబానికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఎల్లగొండ కృష్ణ, దేవేందర్ ఎస్సై, అశోకు, శ్రీధర్ కోటి, సలీం, అబ్దుల్ కలాం, హనుమంతు, కిషోర్, రాజా గౌడ్, శ్రీధర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుడిసెలను తగలబెట్టడం సిగ్గుచేటు

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

భువనగిరి జిల్లా బ్యూరో



భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 700 సర్వే నెంబర్ లో గత నాలుగు రోజులుగా భూ పోరాటం కొనసాగుతుంది. ఈ సందర్భంగా భూ పోరాటం నీ ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు 700సర్వే నెంబర్లు పట్టా కాగితం ఉన్నవాళ్లు ఇక్కడ గుడిసెలు వేయడం జరిగింది. గుడిసెల పోరాటం కేంద్రం దగ్గరకు ఎమ్మార్వో మరియు ఆర్డీవో రెవెన్యూ అధికారులు పోలీస్ బలగాలతో వచ్చి తాడిపత్రిలో వేసిన గుడిసెలను తొలగించి తగలబెట్టారు గత 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమి కబ్జాకి గురైతుందని కానీ ప్రభుత్వం పేద ప్రజలు వేసుకున్నటువంటి గుడిసెలను తగలబెట్టడం సిగ్గుచేటు అన్నారు. నాలుగు రోజుల నుంచి భూ పోరాటం జరుగుతున్నప్పటికీ ఉన్నటువంటి ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని అన్నారు. ఎమ్మెల్యే ఈ భూ పోరాటం పై స్పందించి ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇయ్యాలని అన్నారు. అలాగే భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో రేపు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ 700 సర్వే నెంబర్లు ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇవ్వాలి ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టే వరకు ఈ భూ పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కల్లూరి నాగమణి, బర్ల వెంకటేష్, వల్దాసు అంజయ్య, లక్ష్మయ్య, లలిత, రాహుల్, రియాజ్, సాజిత్,మరియు భూపాలట కమిటీ కన్వీనర్ దొడ్డి శంకర్, మంజుల, అరుణ, కళావతి,నరసింహ, రేణుక, సుజాత, పోరాట వాసులు పాల్గొన్నారు.

### గ్రామాలతో సంబంధం లేకుండా భీమనపల్లికి

# ఎంపిటిసి ప్రత్యేకం చేయాలి

## దోమల వెంకటయ్య



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : 2400పై చిలుకు ఓట్లు వున్నా దామెర భీమనపల్లి గ్రామ పంచాయతీని ఏ గ్రామ పంచాయతీతో సంబంధం లేకుండా ఎంపీటీసీ ప్రత్యేకం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో దామెరాభీమనపల్లి, కమ్మగూడ, రెండు తండాలు కలిపి గ్రామపంచాయతీగా ఉండేవని ఇప్పుడు కమ్మగూడ, రెండు తండాలు కలిపి గ్రామ పంచాయతీగా ఉందన్నారు. మండల అదికారులు విచారణ చేసి దామెర భీమనపల్లి ప్రత్యేక ఎంపిటిసి పరిధి ఇవ్వాలని ఈ సందర్భంగా దోమల వెంకన్న కోరారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు మోహిన్ పాషా, అంబళ్ల రవిగౌడ్, కర్నాటి వీరేష్ గౌడ్, గొడ్డటి మల్లేష్ యాదవ్, కొప్పు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కాపాడుతున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం

## - ఆంబోతుల కిరణ్ కుమార్

భువనగిరి జిల్లా బ్యూరో



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిన్న ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ, అబార్షన్లు చేసిన ఘటనలో నేరస్తులను వెంటనే విడుదల చేసినందుకు నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించి నిందితులకు వెంటనే శిక్షపడేలా చెయ్యాలని, ఇలాంటి సంఘటనలు పట్టణంలో మళ్లీ జరగకుండా చూడాలని నిందితులను కఠినంగా శిక్షించాలని, నిందితులను కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, భువనగిరి శాసనసభ్యులు కాపాడడం జరిగిందని ఆరోపిస్తూ నిరసన తెలపడం జరిగింది ఇలాంటి చర్యలు మరి ఒక్కసారి జరగకుండా చూడాలని ఇలాంటి సంఘటనలు మరొక్క సారి జరిగితే బిఆర్ఎస్ పార్టీ రానున్న రోజులలో పోరాటం చేస్తుందని హెచ్చరించడం జరిగింది. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి నీ కలిసి ఇలా కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ మరియు అబార్షన్లు చేయడం జరుగుతుంది. కావున ఆసుపత్రులను కలెక్టర్ మరియు మీరు డిహెచ్ఎంఓ పరిశీలించి అలాంటి ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్, ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, రచ్చ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు అతికిం లక్ష్మీనారాయణ గౌడ్, సూరపల్లి రమేష్, మాజీ జెడ్పిటిసి, సందెల సుధాకర్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, బర్రె రమేష్,తాడూరు బిక్షపతి, దొడ్డికాడి భగత్, కంచి మల్లయ్య, ఎక్బాల్ చౌదరి, బబ్లు, కాజం, కస్తూరి పాండు, ఇస్మాయిల్, ముజీబ్, అంజద్, రహీం, రత్నపురం పద్మ, ఇట్టబోయిన పావని, వనజ, అశోక్, సిల్వేరు మధు, ప్రవీణ్, పెంట నితీష్ నాగారం సూరజ్, చిన్న, షాగంటి నరసింహ, నాగరాజు, మనీష్, ఆమీర్, వినోద్, పవన్, పండు సైదులు, విక్రమ్ పాల్గొన్నారు.

# ఆహార భద్రత మిషన్ ద్వారా ఉచితంగా కంది విత్తనాలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా రైతులకు ఉచితంగా కంది విత్తనాలు అందిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి పి.గోపాల్ తెలిపారు. బుధవారం మోత్కూర్ మండలంలో కంది విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ కంది పంట సాగు విస్తీర్ణం పెంచే దిశగా ఈ చిరు సంచులు, మినీ కిట్లు రైతులకు అందచేయడం జరిగినదని తెలిపారు. మోత్కూరు మండలంలో 15 చిరు సంచులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి కలిగిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ జిరాక్స్ తో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి, మండల వ్యవసాయ అధికారి వి కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, సింహ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# నాగుల్ మీరా కుటుంబానికి ఆర్థిక సాయం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కాశవాడకి చెందిన షేక్ నాగుల్ మీరా (సలీం) కుటుంబ సభ్యులకి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, బూడిద అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ బూడిద ప్రవీణ్ 50 కేజీల బియ్యం, 5 వేలు ఆర్థిక సాయంను బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, షేక్ సయ్యద్, షేక్ చాందుసాబ్, షేక్ హిమాం, షేక్ వలి, షేక్ జాఫర్, జంగ సురేష్, వాటం మహేందర్, మోత్కూరు రాజు, సాగర్ పాల్గొన్నారు.



### పోరాటాల ద్వారా సాధించుకున్న

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం

## ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి, నూనె వెంకటేశ్వర్లు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న, కార్మిక, ప్రజా, రైతాంగ, వ్యతిరేక విధానాలను రద్దు చేసుకోవాలని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 18 గంటల కార్మికుల పనిని తగ్గించాలని, 8 గంటల పని కావాలని ఆనాడు యజమాన్యంతో పోరాడి, 44 కార్మిక చట్టాల లోని 29 చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తొలగించి 4 కోడ్స్‌గా విభజించి అమలు జరుపాలని, చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, మెడికల్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీసవేతనం 26000రూపాయలు నిర్ణయించి అమలుపరచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం తీసుకున్నారని వెంటనే ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని నూనె వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఈ కార్యక్రమములో సిపిఐ మండల కార్యదర్శి వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావ్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు మాడుగుల సైదులు, వేముల, బుచ్చయ్య, ఇద్ది రాములు, శ్రీశైలం, కంబాలపల్లి లక్ష్మయ్య, అబ్బాయి, రాములు, యాదయ్య, నర్సమ్మ, జంగమ్మ, భారతమ్మ, కృష్ణమ్మ, సాలమ్మ, యాదమ్మ, జంగయ్య, వెంకటయ్య, వెంకటమ్మ, రజిత, లక్ష్మమ్మ, శేఖర్, జనార్ధన్ పాల్గొన్నారు.


# PRESS RELEASE

Through this notice, it is hereby informed to the general public that my client, Mr. Mada Srinivas Goud, son of Mada Yadagiri, aged 52 years, occupation: employee, residing at House No. 3-2-128/1, Meena Nagar, Town and Mandal: Bhongir, District: Yadadri Bhuvanagiri, has noticed that in the Aadhaar card (No. 4143 0165 1080), marriage certificate, and EPIC card of his wife Mrs. Mada Shravanti, her husband's name has been recorded as Mada Srinivas instead of Mada Srinivas Goud.Therefore, we respectfully request the Passport Authorities to kindly update and record the full and correct name of my client as Mr. Mada Srinivas Goud.

SINCERELY
Adv. **Nisangi Vidyasagar,**
B.A., LL.B.Advocate & Notary,
Sammadh Chourastha-Bhongir,
Mandal:Bhongir,
District: Yadadri Bhuvanagiri,
State: Telangana – 508116Phone No: 9396710258

సూర్య



# విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

## – ఆర్‌డిఓ ఎం.కృష్ణారెడ్డి

**భువనగిరి జిల్లా బ్యూరో**

విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన స్కూల్ హెడ్బాయ్ హెడ్ గల్, స్కూల్ కెప్టెన్ వైస్ కెప్టెన్లకు సాచెసు, బ్యాడ్జెస్ అందజేసి ఎన్నికైన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా సేవ చేయాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా మరియు ప్రాంత ప్రజలకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం అన్ని వసతులతో విద్యను అందిస్తున్నందుకు వారిని అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు విద్యను అందిస్తూ అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మరియు డైరెక్టర్ తోట శ్రీధర్ ముఖ్య అతిథి (ఆర్ డి ఓ)




ఎం కృష్ణారెడ్డి, విశిష్ట అతిథి మందడి ఉపేందర్ రెడ్డి గార్లను శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తోట శ్రీధర్, ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఏవో జి.రవి, పిఇటిలు కే.శ్రీకాంత్, కే.కృష్ణకుమార్, రమేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఎన్నికైన విద్యార్థుల వివరాలు (స్కూల్ హెడ్‌బాయ్) ఏ.అరవింద్ 9వ తరగతి, (స్కూల్ హెడ్ గర్ల్) ఎం జోయాస్ శోభిత 9వ తరగతి, (హానరరి హెడ్ బాయ్ ) కే లికిత్ యాదవ్, (హానరరి హెడ్ గర్ల్) పి శివాని, గ్రూప్ వైస్ గ్రీన్ హౌస్ కెప్టెన్ :- ఎం వివేకానంద, గ్రీన్ హౌస్ వైస్ కెప్టెన్ :- జై సాయి మహిత, హెల్లో హౌస్ కెప్టెన్ :- పి.దీక్షిత్ రెడ్డి, ఎల్లో హౌస్ వైస్ కెప్టెన్ :-సంధ్యా కుసుహ, బ్లూ హౌస్ కెప్టెన్ :-ఏ కార్తికేయ, బ్లూ హౌస్ వైస్ కెప్టెన్ :-బి ధనుష్, రెడ్ హౌస్ కెప్టెన్ :-జి కార్తికేయ, రెడ్ హౌస్ వైస్ కెప్టెన్:- సాయిశా సాహు.

# నెమిలలో పశుగ్రాసాల పెంపకం పై పాడి రైతులకు అవగాహన

## - పప్పు జాతి పశుగ్రాసాలతో లాభాలు - డాక్టర్ చంద్రారెడ్డి



రాజపేట, మేజర్‌న్యూస్ : పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేసి పాడి రైతులు లాభాలు పొందవచ్చని రాజపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. పశుగ్రాసాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని నెమిల పాల సొసైటీ భవనంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాడి రైతులతో ముందుగా పశుగ్రాసా వారోత్సవ ప్రతిజ్ఞ చేయించరు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ దాన కర్చు తగ్గించుకోవాలంటే తప్పకుండా పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయాలని సూచించారు. స్టైల్లో, పూలే క్రాంతి, దశరథ గడ్డి, లేసర్నె, అలసంద, మునగ వంటి పప్పు జాతి పశు గ్రాసాలు సాగు చేసి పశువులకు నేత ఇవ్వడం ద్వారా 20 శాతం నుండి 25 శాతం మాంసకృతులు ఉండి, దానకర్చు తగ్గించడమే కాకుండా పాలలో వెన్న శాతం, పాల ఉత్పత్తి, పశువు యొక్క వ్యాధిని తట్టుకునే శక్తి మరియు పాడిపశువులు సరైన టైంలో ఏదోకొచ్చి కట్టే అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో రాజాపేట మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ శేఖర్, రాములు, నెమిల పాల సొసైటీ చైర్మన్ రాజు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పై ఎంఈఓ పర్యవేక్షణ శూన్యం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : దామర భీమనపల్లి ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ పాఠశాల పర్యవేక్షణ శూన్యమని మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. బుధవారం ఆయన గ్రామ యువతతో కలిసి భీమనపల్లి పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిలివేరు విష్ణు మాట్లాడుతూ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపించిందని ప్రతి రోజు పాఠశాలకు మొదటగా హాజరై రిజిస్టర్‌లో సంతకం చేసి ఎంఆర్‌సిలోకి వెళ్లాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి చుట్టంచూపు లాగ ఎన్నడో ఒక నాడు ఇష్టానూసారంగా పాఠశాలకు రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇలా అయితే విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అన్యాయం జరిగే విదంగా వ్యవహరిస్తే సహించేది లేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు భోజనం అందించారు. ఆయన వెంట నడిమింటి శ్రీను, నడిమింటి రవి, చిలివేరు గిరి, భద్రగోని శ్రీకాంత్, నడిమింటి జగదీశ్, కర్నాటి వీరేష్ గౌడ్, చెక్క రమేష్, కర్నాటి శివ గౌడ్, జిల్లా స్వామి, జిల్లా బాలాజీ, కర్నా టి నాగరాజు గౌడ్, సయ్యేద్ బాబర్, శివరాం, చిలివేరు అనిల్ కుమార్, బెల్లంకొండ రాకేష్ గౌడ్, పవన్, గొడ్డటి నర్సింహా, ఎల్లాపల్లి మారయ్య, తదితరులు ఉన్నారు.

# రాజుకు జన్మదిన శుభాకాంక్షలు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు కారంపూడి రాజు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్‌లు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నిండా నూరేళ్లు ఆయురు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అభినయ్ యాదవ్, జానీ, మధు నాగ చైతన్య, నాగరాజు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇంజ నరేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 54వ జన్మదినం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో, రాజపేట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు బుధవారం ములుగులోని తన క్యాంపు కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని భగవంతుని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోతు విట్టల్ నాయక్, బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, మండల అధ్యక్షుడు బల్ల మహేష్ కేదారి గౌడ్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 13వ వార్డులో దివిస్ లాభొరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను బుధవారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు వాటర్ ఫిల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్,పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, నాయకులు తడక గౌరీ శంకర్, గుండు శ్రీరాములు, చింతకుంట్ల కృష్ణారెడ్డి, దివిస్ సంస్థ ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాపిత సమ్మెలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, బిఆర్‌యస్ కెవి, ఐఎన్‌టియుసి, హెచ్ యంఎస్, టియన్‌టియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో గుడి పాదాల నుండి ఎంఆర్‌ఓ కార్యాలయం వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహించడం జరిగింది.నరేంద్ర మోడీ విధానాలు నశించాలని,లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది.అనంతరం గుడి మెట్ల వద్ద జరిగిన సభలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటీయూసీ జిలా అధ్యక్షులు గోరేటి రాములు, హెచ్ యం ఎస్ రాష్ట్ర నాయులు శ్రీనివాస్, టి యన్‌టియుసి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహ, బిఆర్‌యస్‌కెవి జిల్లా నాయకులు బరిగే నర్సింహులు, ఐఎన్‌టి యుసి జిల్లా నాయకులు రాజిరెడ్డి ,పివై యల్ నాయకులు బేజాడి కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల 8 గంటల పని కాస్తా 12 గంటలగా మారుతుందని , ఏ యూనియన్ ఏర్పాటు చేయాలన్న 100 (వంద ) మంది కార్మికులు లేదా 10 శాతం కావాలని లేబర్ కోడ్ లు చెప్తున్నాయని ఇక యూనియన్ ఏర్పాటు ప్రశ్నార్ధకమేఅని అందుకే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఎన్నికలలో 51 శాతం పైగా ఓట్లు వస్తేనే గుర్తింపు యూనియన్ గా లెక్కిస్తామని చెప్పడం ,ట్రేడ్ యూనియన్ నాయకులు 05 మందికి మించి ఉండకూడదని నిబంధన పెట్టి పరిశ్రమలో పనిచేసేవారిపై వత్తిడి చేసి విధంగా చేయడం కార్మికులకు ఉన్న ప్రజాస్వామిక హక్కును హరించడమే అన్నారు. వేతనాల కోడ్ లో ఉన్న వేతనం పేరు ఉన్మ కోడ్ లో ఎక్కడ వేతనాలను ఎలా నిర్ణయిస్తారు అనే ప్రస్తావన లేకపోవడం లేబర్ కోడ్ ల ప్రత్యేకత అని విమర్శించారు.దేశం మొత్తం కరోనా లో ఉంటే మోడీ ప్రభుత్వం మాత్రం కార్పో రేట్ ల సేవలో లేబర్ కోడ్ లను కనీసం పార్లమెంట్ లో చర్చకు అవకాశం ఇవ్వకుండా మూడు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు.లేబర్ కోడ్ ల రద్దు కోసం రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు చేయడం కోసం సిద్ధం కావాలని కార్మికులకు పిలునిచ్చారు. ఈ ర్యాలీ, సభ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి సుబ్బారు సత్యనారాయణ, జిల్లా కమిటి సభ్యులు పుప్పల గణేష్, అంగన్వాడీ నాయకురాలు ఉమా, సునీత, ఏఐటీయూసీ నాయకులు పేరబోయిన మహేందర్, పేరబోయిన స్వామి, పేరబోయిన బంగారి, టిఆర్ఎస్ కేవీ జనరల్ సెక్రెటరీ బరిగే నరసింహులు, సీఐటీయూ జనరల్ సెక్రెటరీ చెక్క రమేష్, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ సంద సంపత్, ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ రాజిరెడ్డి,పెంటయ్య, టిఎన్ టియుసి నాయకులు శ్రీశైలం యాదవ్, నరసింహ వివిధ సంఘాల నాయకులు నగేష్, అన్నపూర్ణ, కృష్ణ, వెంకటేష్, శోభ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

***హుజూర్‌నగర్‌రూరల్ :*** కేంద ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను



ఉపసంహరించుకోవాలని రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం,వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్‌లు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండలంలోని లింగగిరి గ్రామంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు.సార్వత్రిక సమ్మెకు అన్ని రంగాలలో పనిచేసే కార్మికులు ఈ సమ్మెకు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రై వేట్‌పరం చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. కార్యక్రమంలో వెంకటచంద్ర, లక్ష్మీనరసమ్మ, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, నరసింహా చారి, సైదా, భిక్షం, వెంకటయ్య, గోపి,నాగుల్ మీరా, రహీం, వెంకటయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు,ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌లు కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా,కార్మిక,రైతువ్యతిరేక విధానాలకు నిరసిస్తూ బుధవారం సిపిఐ అనుంబంధ ఏఐటియూసి,రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కళ్లు తెరచుకుని కార్మిక సంఘాలతో చర్చలు జరిపి నాలుగు చట్టాలను వెనక్కి తీసు




కోవాలని కోరారు.కార్యక్రమంలో ఉస్తేల సజన, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరీ యల్లావుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, జెట్టి ప్రసాద్, మామిడి వెంకయ్య, సుందరి పద్మ,జడ వెంకన్న, జక్కుల రమేష్, మామిడి నరసయ్య,చక్రాల స్టాలిన్, పాపారావు, వెంకటేశ్వర్లు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

***హుజూర్‌నగర్‌రూరల్ :*** దేశంలో కార్మిక,కర్షక హక్కుల సాధనకు పోరాటాలే



మార్గమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు.బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఐఎన్‌టియూసి,సిఐటియూ, ఏఐటియూసి, ఐఎఫ్‌టియూ, బిఆర్‌ఎస్‌కెవి సంఘాలు ఎంపిడివో కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ 150 సంవత్సరాల కంరితం 8 గంటల పనివిధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలైన 8 గంటల పనివిధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలు అయిన 8 గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకవచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. మోడీ 11 సంవత్సరాల పాలన కాలంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా అనేకసార్లు దేశవ్యాప్తంగా సమ్మెలు, బంద్‌లు జరిగాయి అన్నారు. ఈ పోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు. ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను తీసుకవచ్చిందన్నారు.రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు బిజెపేతర పార్టీలు 14 నెలలు సుదీర్ఘ పోరాటం చేశాయి అన్నారు. చివరకు మోడీ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.కార్మిక, కర్షక చట్టాలు కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతోనే ముందుకు సాగాలన్నారు.కార్యక్రమంలో శీలం శ్రీను, బెల్లంకొండ గురవయ్యగౌడ్, మేళ్లచెర్వు ముక్కంటి,జడ శ్రీను,తన్నీరు మల్లిఖార్జున్‌రావు, యలావుల రాములు,పోటు లక్ష్మయ్య,పచ్చిపాల ఉపేందర్,ఉస్తేల సజన,పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహమం,చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, తంగెళ్ల వెంకటచంద్ర,గుండు వెంకటేశ్వర్లు,పోసన బోయిన హుస్సేన్,తురక వీరయ్య, శీలం వెంకన్న, వీరబాబు, పాశం రామరాజు,యలక సోమయ్య గౌడ్, షేక్ సైదా, జానయ్య పాల్గొన్నారు.

***హాలియా :*** కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల




కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు కోడ్స్‌ను రద్దు చేసే వరకు యావత్ కార్మిక వర్గం మొత్తం ఐక్యంగా ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హాలియాలో సిఐటియు, ఐఎన్‌టి యుసి, బిఆర్‌టియు, ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమాన్ని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి రాస్తారోక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను సైతం కాలరాస్తూ బడా పెట్టుబడుదారుల కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తపరి చారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయించి వెంటనే అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ధరల పెరుగుదలను నియంత్రించాలని పెట్రోలియం ఉత్పత్తులు వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్‌టియు, ఐఎన్‌టియుసి, నాయకులు పొదిల శ్రీను అన్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రవేటికలను ఆపాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలని విద్యుత్ ప్రైవేట్ కరణం ఆపాలని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర ప్రకటించాలంటే మన చేశారు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని లేనిచో ఎంతటి ఉద్యమాయనకైనా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఐఎన్‌టియుసిబిఆర్‌టియు నాయకులు రేబిల్లి వెంకటేశ్వర్లు సయ్యద్ హుస్సేన్ ఏసుబ్ చిరంజీవి, కాట్నం వెంకటయ్య, పొదిల వెంకన్న, కేశాని యాదయ్య, శ్రీను, బూరుగు వెంకన్న, ఎస్‌ఎఫ్ఐ నాయకులు కోరే రమేష్, వర్షిత్, గోపి, రమేష్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

***చందూర్ :*** కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు




చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చండూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనం మరియు సామాజిక భద్రత ప్రయోజనాలను ఉల్లంఘిస్తున్నారని, ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎల్ఐసికి అప్పజెప్పే ప్రయత్నాలని ఉపసంహరించుకోవాలని సంక్షేమ బోర్డులో పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు నలపరాజు సతీష్ కుమార్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా సహాయ బరిగెల వెంకటేష్ కార్యదర్శి, భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు భూతరాజు శ్రీను జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు కుక్కల నాగార్జున, కావలి శీను గంట కంపు ధర్మ నీలకంఠ నాగరాజు కళ్లెట్ల నరసింహ ఎలవర్తి లింగయ్య, చెరుకు లింగస్వామి, బరిగెల జనార్ధన్, నాగేంద్రబాబు, కావలి గోపి తదితరులు పాల్గొన్నారు.

***చండూర్ :*** కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోడీ అని కార్మికులకు నష్టం




కలిగించే4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో అఖిలభారత సార్వత్రిక సమ్మె పిలుపుమేరకు సిఐటియు, ఆధ్వర్యంలో చండూర్ మార్కెట్ యార్డ్ నుండి చండూరు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి. రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు, ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పవద్దని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు 10 గంటలు పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, చాలీచాలని జీతాలతో కార్మికులు జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య,బిఆర్‌టియు చండూర్ టౌన్ అధ్యక్షులు చొప్పరి దశరథ, గ్రామపంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శంకర్, పుష్పలత, నాగిల్ల లక్ష్మయ్య, కృష్ణయ్య, యాదయ్య, బిక్షమయ్య,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు కత్తుల సైదులు, బిపంగి నాగరాజు, ఇరిగి యాద గిరి, నల్లగంటి లింగస్వామి, కలమ్మ, రేణుక,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, నాగమణి, వివో ఎల చండూరు మండల అధ్యక్షులు యాదయ్య, హాల్యా, హమాలి యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, నాగరాజు, నాగేష్, కలమ్మ, రేణుక, బిఆర్‌టియు నాయకులు మల్లేశం, వెంకటేశం, జిట్టగోని యాదయ్య, శేఖర్ రెడ్డి, పరమేష్, యాదయ్య, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు నకరికంటి బిక్షమ య్య, టి.యాదయ్య, అంజయ్య, ఏ.రాములు, నక్కపోతు లింగయ్య పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు రకాల లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ చిట్యాల మండల కేంద్రంలో బుధవారం సిఐటీయు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనక దుర్గ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా 26000/- రూపాయల వేతనం ప్రతి కార్మికుడికి ఇవ్వాలని కోరారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా పన్నెండు గంటల పని దినాలు తీసుకురావడం అంటే యాజమాన్యాలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం లో మోడీ బాటలోనే రేవంత్ రెడ్డి సర్కారు ప్రయాణం చేస్తున్నదని విమర్శించారు. జిట్ట నగేష్ అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహా, అరూరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దాడి అరుణ, పైళ్ల పద్మ, ఆశా వర్కర్ల సంఘం నాయకులు జయమ్మ, మంకాల పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహా, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏళ్ల మారయ్య, కల్లూరి నారాయణ రెడ్డి, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అజీజ్, ఐడియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పబ్బు స్వామి, నాగయ్య, భవన నిర్మాణ కార్మక సంఘం నాయకులు వడ్డెపల్లి శంకర్, సుక్క నర్సింహా, హమాలీ సంఘం నాయకులు దూడెల యాదయ్య, మల్లేశం, విఓఏల సంఘ నాయకులు లక్ష్మి, ది క్లాత్ అండ్ రెడిమేడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్ రెడ్డి, అజీజ్, ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నాయకులు బరాల స్వామి, బద్దుల రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలో అఖిలభారత సార్వత్రిక సమ్మె పిలుపు మేరకు సిఐటియు, ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పవద్దని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు 10 గంటలు పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, వడ్లమూడి హనుమయ్య, యాట యాదయ్య, రాజయ్య, భవన నిర్మాణం సైదులు సిఐటియు అధ్యక్షులు రాజీవ్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, జీడిమడ్ల దశరథ, ప్రధాన కార్యదర్శి బుడిగపాక లింగ స్వామి, సహాయ కార్యదర్శి అరుణ, జలంధర్, కార్యదర్శులు శివశంకర్, సంజీవ, లింగయ్య, కోశాధికారి వంపు యాదయ్య, సుజాత సునీత సంధ్యారాణి లింగయ్య, ఆశ యూనియన్ వి.నిర్మల, కవిత, లక్ష్మి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలం కేంద్రంలో బుధవారం టియుసిఐ, ఏఐ





కేకేఎస్,సిపిఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో సిఐటియు సిపిఎంతో కలిసి ఊరేగింపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నరసింహ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో 11 సంవత్సరాల మోదీపాలనలో రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్నారు కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చారు నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలని పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనమాల కామేశ్వర్, బైరి సత్తయ్య, పోతే వెంకటేశ్వర్, నడ్డి పెద మరయ్య, నీలకంఠం బక్కలయ్య, బుర్ర బుచ్చయ్య, నల్లపు మార్కండేయ, నాగిళ్ళ యిద్దయ్య, జిల్లా ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న ఎన్ఆర్ఐకి ఆత్మీయ సన్మానం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మారుమూల ఇందుర్తి గ్రామంలో పుట్టి పెరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి అమెరికాలో స్థిరపడి తాను పుట్టిన గ్రామానికి తనవంతు సహాయ పడాలనుకున్నాడు ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ రెడ్డి. ఇందుర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. విద్యతోటే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని సృజనాత్మకమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వ పాఠశాలలో తన సొంత ఖర్చులతో విద్యా వాలంటరీ నియమించి ఆ చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు. కుంభం శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. చదువు పట్ల విద్యార్థులకు ఉన్న శ్రద్ధను గమనించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. తాను చదువుకున్న పాఠశాలకు భవిష్యత్తులో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నారై శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీశైలం, ఉపాధ్యాయురాలు స్వప్న, మాజీ సర్పంచ్‌లు చెరుకు లింగంగౌడ్, లక్ష్మీప్రసన్న రవి, మాజీ ఎంపిటిసి ఊరుపక్క సరితానగేష్, అయితగోని అశోక్, యాదగిరి, యాసిన్, గణేష్, రవి, హుస్సేన్, భిక్షం, అబ్బయ్య పలువురు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం మునుగోడు మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండలం సర్వసభ్య సమావేశంను మండల అధ్యక్షుడు పెరమళ్ళ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రెక్కాడితే తప్ప డొక్క నిండని గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల ఇవ్వాల్సిన వేతనాలు ఐదు నెలలకు ఒకసారి, మూడు నెలలకోసారి వేతనాలు ఇవ్వడంతో పూట గడవక వస్తువులతో అవస్థలు పడుతున్నారని అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలని కోరారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న జీవో నెంబర్ 51 కార్మికుల గుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీతో సంబంధం లేని పనులు చేయిస్తూ ఇదేమి న్యాయం అని ప్రశ్నిస్తే తొలగింపులు వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు గ్రామపంచాయతీ కార్మికులకు ఆదివారం పండగ సెలవులు ఇచ్చే విధంగా 8గం" గంటల పని చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు అధ్యక్షులు రాజీవ్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, జీడిమడ్ల దశరథ, ప్రధాన కార్యదర్శి బుడిగపాక లింగస్వామి, సహాయ కార్యదర్శి అరుణ, జలంధర్, కార్యదర్శులు శివశంకర్, సంజీవ, లింగయ్య, కోశాధికారి వంపు యాదయ్య, మండల సభ్యులు సుజాత, సునీత, సంధ్యారాణి, లింగయ్య పాల్గొన్నారు.

# కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుజ రామచంద్రం

మునుగోడు, మేజర్‌న్యూస్ : కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలనీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుజ రామచంద్రం అన్నారు. బుదవారం దేశవ్యాప్త కార్మిక కర్షక రైతు సమ్మెలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఆడింది ఆట పాడిందే పాట అన్న చందగా వ్యవహరిస్తున్నారన్నారు. తనకు ఏమీ చేయాలనిపిస్తే ఆది చేస్తూ చట్టాలను సాధారణ ప్రజలకు అనుకూలంగా లేని విషయాలు పూర్తిగా అమలు చేస్తూ సాధారణ ప్రజలకు నష్టం చేస్తూన్నారని ఆరోపించారు. ఆదాని అంబానీలకు కార్పొరేట్ శక్తులకు ఎర్ర కార్పెట్ వరుస్తూ స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలుగురి నరసింహ, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, దళిత కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గోస్కొండ లింగయ్యఏఐటీయూసీ అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య, కార్మిక సంఘం నాయకులు మాలాద్రి ,భీమనపల్లి స్వామి, మిల్లు అమాలి కార్మికులు ధామ కాసిం, గొర్రె ముత్తయ్య, చందా పాక యాదయ్య, బొల్లం రాములు ,ఏఐటీయూసీ పందుల చిన్న నరసింహ, గోలి హుస్సేన్, సెంట్రింగ్ మేస్త్రిర్లు బజారు అమాలి, మేస్త్రి చిరంజీవి పాల్గొన్నారు.



సూర్య



# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాల, పట్టణాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో రూ.40 లక్షల నిధులు, పిల్లాయిపల్లి గ్రామంలో రూ.1 కోటి 12.5 లక్షల నిధులు, జగత్‌పల్లి గ్రామంలో రూ.60 లక్షల నిధులు,పెద్దగూడెం గ్రామంలో రూ.66.40 లక్షల నిధులు, పురపాలక కేంద్రంలోని 5వ వార్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో పార్కు నిర్మాణానికి 70లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేసారు. జూలూరు, పిల్లాయిపల్లి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గ్రామాల పట్టణాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. భువనగిరి నియోజ కవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. అనంతరము అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కాసుల అంజయ్య, ఫకీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, అని రెడ్డి జగన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేశం, లాలయ్య, అంజిరెడ్డి, నాయకులు రాజారాం, దాసర్ల జంగయ్య, శంకర్ యాదవ్, తోట శ్రీనివాస్, పడాల సతీష్ చారి,భూషణం గౌడ్, బాబు, బందెల ఆనంద్, నోముల బసవ రెడ్డి, మహేష్, యాదిరెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, గునిగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్, గ్యార సందీప్, రావుల అనిల్, చేరాల మహేందర్, నవీన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కోదాడలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని పలు రెస్టారెంట్సు, పచ్చళ్ళ షాపులు, కిరాణా అండ్ సూపర్ మార్కెట్లలో బుధవారం ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి స్థానిక ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డుకు ఉన్న లహరి హోటల్ మరియు మురళీకృష్ణ ధాబాని తనిఖీ చేయగా,వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్ మరియు కోల్డ్ ఛాంబర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, ఈగలతో కూడి, రిఫ్రిజిరేటర్‌లో నిలువ ఉంచిన సుమారు 14,000 రూపాయల విలువ గల చికెన్ ఫ్రై, చికెన్ లెగ్ పీసెస్, చికెన్ గ్రేవీ, చికెన్ పకోడా, క్యాట్ ఫిష్, మటన్ కర్రీ, పలుమార్లు మరిగించిన సుమారు 10 లీటర్ల వంట నూనెను ఇంకా అనేక రకమైన ఆహార పదార్థాలను, హానికరమైనటువంటి రంగులను ఆహార పదార్థాలలో కలపడం గుర్తించి, అదే పనిగా మరిగించుచున్న వంట నూనెలతో ఆహారపదార్థాలను తయారుచేసి ప్రజలకు అమ్మడం గుర్తించి హోటల్ యాజమాన్యం పై జోనల్ ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి, ఎఫ్ఎస్-ఎస్ చట్టాన్నిఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు.ఇంకా మరికొన్ని హోటల్‌లో విస్తృత తనిఖీ చేయగా ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అలాగే కిరాణా, సూపర్ మార్కెట్లలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం, కొన్ని కిరాణా షాపులలో ఎలకలు తిరుగుతూ ఎలకల విసర్జితాలు ఆహార పదార్థాలలో కలిసి ఉండటం గుర్తించి, పదార్థాలను గుర్తించి సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్‌కు పంపించడం జరుగుతుం దని ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ జోనల్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ రకంగా ప్రజారోగ్యంతో చెలగాట మాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ దాడులలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రభాకర్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

# నల్గొండ జిల్లా ఇంచార్జిగా కాతోజు వినోద్ కుమార్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నల్గొండ జిల్లా ఇంచార్జిగా కాథోజు వినోద్ కుమార్‌ని ఏకగ్రీవంగా నియమించారు. ఈ నియామకాన్ని కమిటీ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు డా.చంటి ముదిరాజ్ అధికారికంగా ప్రకటించారు. నియామకం అనంతరం వినోద్ కుమార్ స్పందిస్తూ నన్ను నల్గొండ జిల్లా ఇంచార్జిగా ఎన్నుకున్నందుకు కమిటీకి హృదయ పూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా జాతీయ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్‌కి, రాష్ట్ర అధ్య క్షురాలు సురా శ్రావంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశంకి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేస్తున్నాను. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచడం, వారి సమస్యలకు న్యాయ పరిష్కారాలు అందించేందుకు కృషి చేయడం నా ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాను. నా పూర్తి సమయాన్ని కమిటీ అభివృద్ధికి అంకితం చేస్తాను అని తెలిపారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

భువనగిరి జిల్లా బ్యూరో



జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.


# సాయి సన్నిధిలో గురు పౌర్ణమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



## భక్తులచే పూల బుట్టలతో శోభయాత్ర

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గురుపౌర్ణమి సందర్భంగా చింతపల్లి సాయి సన్నిధిలో విశేష కార్యక్ర మాలు ఉంటాయని సాయి సన్నిధి చైర్మన్ మంచికంటి ధనుంజయ గుప్తా అన్నారు. ఉదయము చింతపల్లి క్రాస్ రోడ్డు నుండి సాయి సన్నిధి వరకు సాయి భక్త లెండి భగిచాయాత్ర. అదేవిధంగా మధ్యాహ్నం ఒంటిగంట నుండి బాబా వారికి కోటి పుష్ప యాగము, రాత్రి 7:30కు సాయినాధుని పల్లకి సేవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి : కలెక్టర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం లోని మహబూబ్ పేట ప్రాథ మిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్‌ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల నుండి బోధన సామర్థ్యాన్ని రాబట్టారు. విద్యార్థులు గణితంలో టేబు ల్స్, రైమ్స్ వినిపించడం జరిగింది. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు చాలా బాగా చెప్పారని, వాళ్లకి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చాలా చక్కగా ఇంగ్లీష్‌లో రైమ్స్ చెప్పడంతో వాళ్ళని కలెక్టర్ అభినందించారు. మెనూ ప్రకారం విద్యా ర్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ సుమిత్ర ఉన్నారు.

పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించి

# అధిక దిగుబడులు సాధించాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలనీ వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహ గౌడ్ సూచించారు. బుధవారం మండలంలోని జమస్తాన్‌పల్లి గ్రామంలో ప్రస్తుత యాసంగిలో సాగుచేసిన పత్తి పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు నాణ్యమైన విత్తనాల ఎంపిక చేసుకోవాలన్నారు. భూమి సిద్ధీకరణ చేసుకొని సమయానుకూలంగా సాగు చేయాలన్నారు. కీటకనాశకాలను సకాలంలో వాడుకుని మెరుగైన దిగుబడులు పొందాలన్నారు. నీటి వనరుల సమర్థవంతమైన వినియోగం,పంట మార్పిడి చేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు ముంతా మారేష్, పంతంగి లక్ష్మయ్య, వెంకన్న, శంకర్ సహదేవుడు, లక్ష్మమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణం కొరకు అంజనపల్లి జానయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె శైలజ వారి తల్లి అంజనపల్లి పిచ్చమ్మ చేతుల మీదుగా లక్ష రూపాయల విరాళం నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# “రైతు కిసాన్ బజారు” ఏర్పాటుకు స్థల పరిశీలన



చిట్యాల, మేజర్‌న్యూస్ : జిల్లాలోని రైతులు పండించిన ఆర్గానిక్ కూరగాయలు మార్కెటింగ్ చేయుటకు చిట్యాలలో రైతు కిసాన్ బజార్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా చిట్యాల పట్టణ శివారులో, హైదరాబాద్ రోడ్డులో సర్వేనెంబర్ 471 లోని ప్రభుత్వ భూమిని బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. కిసాన్ బజార్ ఏర్పాటుకు 20 గుంటల భూమి అవసరం అవుతుందని తహశీల్దార్ కృష్ణ నాయక్ తెలిపారు.

# బంగారం చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## నిందితుల నుండి బంగారం, నగదు స్వాధీనం




పెన్‌పహాడ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బంగారు నగలు చోరీ కేసులు పట్టపగలు దొంగతనం చేస్తున్న దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పట్టపగలే తలుపులు వేసి ఉన్న ఇండ్లలో బంగారు ఆభరణాలు దొంగిలించిన దొంగలను పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ అరెస్టు చేసి వారి వద్ద నుండి బుధవారం ఉదయం సుమారు 09.30 గంటల సమయంన పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అనంతారం అడ్డ రోడ్డు వద్ద ఎస్సై కస్తాల గోపి కృష్ణ తన సిబ్బందితో పాటు వాహన తనికీ చేస్తుండగా నేరస్థులు ఖమ్మం పాటి నాగేశ్వరరావు, మామిడి జనార్ధన్ లు కారులో సూర్యాపేట వైపుకు వెళ్తుండగా కారు ని ఆపి తనఖి చేయగా కారులో .. నాలుగు తులాల ఏడు గ్రాముల బంగారు ఆభరణాలు మరియు కొంత నగతు ఉండగా ఏ వన్ పాత నేరస్తుడు ఖమ్మంపాటి నాగేశ్వరరావు అయినందున అనుమానంతో ఇంటరాగేషన్ చెయ్యగా తేది:20.06.2025 రోజున ఏ-వన్ ఒక్కడే పెన్ పహాడ్ గ్రామంలోని తాళం వేసిన ఇల్లు అయిన గుండమనేని వెంకట్రావు ఇంటిలో తాళం పగులగొట్టి నాలుగు తులాల ఏడు గ్రాముల బంగారు ఆభరణాలు(ఒక బంగారు హారం, ఒక జత చెవి కమ్మలు, ఒక రింగు మరియు ఒక హారం యొక్క లాకెట్) గల దానిని దొంగిలించినాడు. మరల శనివారం తేది: 05.07.2025 రోజున మధ్యాహ్నం 01.00 గంట సమయంన ఏ వన్ ఖమ్మం పాటి నాగేశ్వరరావు ఏ టు మామిడి జనార్ధన్ లు కలిసి కారు నెం. టి ఎస్ -05- ఎఫ్ ఆర్ -1789 గల కారులో దూపహాడ్ గ్రామంలోకి వెళ్లి పత్తిపాక సైదులు ఇంటిలోకి వెళ్లి రూ. 2000/- నగతు దొంగిలించుకొని పోయి ఈ రోజు ఆ ఇద్దరు కలిసి అట్టి బంగారం అమ్ముకుందాం అని వెళ్తుండగా ఎస్సై గోపి కృష్ణ ఇద్దరినీ పట్టుబడి చేసి. నేరస్థుల వద్ద నుండి : 1. 4.7 తులాల బంగారు ఆభరణాలు, 2. ఒక కారు 3. రెండు సెల్ ఫోన్‌లు సీజ్ చేసినారు. ఇద్దరు దొంగలు కూడా పెన్ పహాడు మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందినవారుగా నిర్ధారించినారు.

# సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ 8వ వార్డు, గణేష్ నగర్ చెందిన కౌసల్య అనే లబ్ధిదారుడు సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాలలి మేరకు కౌసల్య అనే లబ్ధిదారుడికి వాళ్ళ ఇంటికి వెళ్లి 60 వేల రూపాయలు గల చెక్కుని వాళ్లకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ మాలాంటి పేదవాళ్ళకిలి దేవుడు ఇచ్చిన వరం లాంటిదని ఇలాంటి మంచి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రకాష్ నగర్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోలి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ల చారి, ఆంగోతు భాస్కర్ నాయక్, అనిల్ నాయక్, బిఎల్‌ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

## మిర్యాలగూడలో కార్మికుల భారీ ర్యాలీ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో




బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక సుందరయ్య పార్క్ నుండి బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడులను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం కోసం కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి,. రవి నాయక్, బావాండ్ల పాండు, ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సయీద్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్. నాగయ్య, నాయకులు చాంద్ పాషా, శివ కుమార్, టిఎన్టియుసి నాయకులు అంజి బాబు, బి ఆర్ కే వి నాయకులు డి. అంజయ్యా, హైమద్, రామయ్య, బాలస్వామి గుణగంటి రామచంద్ర, బి ఎం నాయుడు, మంద రాజు, లింగమయ్య, శ్రీను, బొందు పార్వతి, రాధాబాయి, కరీమునిస్సా బేగం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పాలేబోయిన వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి అమలు చేయాలి

## బిటీఎస్ యుటిఎఫ్ డిమాండ్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. బీఈడీ అర్హత కలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులకు కూడా పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్‌లకు అర్హత కల్పించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయుటకు, విద్యార్థుల సంఖ్య పెంపొందించుటకు పాఠశాలల్లో తగు మౌలిక సౌదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్. తీదేడు గడియ గౌరారం, చింతపల్లి కుర్మేడ్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలువేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు, జిల్లా నాయకులు గనిమల్ల శ్రీరాములు గోన దేవకుమార్, మండల సీనియర్ నాయకులు ఇరిగి స్వామి, కే.మోహన్, వై.శ్రీరాములు, ఈ.హనుమంతు, కే.చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. ’సేవ్ నల్లమల’ పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు.